# విలేకరులు కావలెను

సూర్య దినపత్రికలో పనిచేయుటకు

సత్తుపల్లి ఆర్‌సి , సత్తుపల్లి టౌన్‌కు విలేకరులు కావలెను.

వివరాలకు : పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం జిల్లా బ్యూరో
సెల్: 9182039525



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com
శనివారం16, డిసెంబర్ 2023





## వలసలతో సింగరేణి ఎన్నికలలో
# ఐఎన్‌టియుసి గట్టెక్కేనా?

-ఉద్దండల అండతో క్లీన్ స్వీప్ చేసేనా?
-ఎర్ర జెండా ఎఐటియుసికి పట్టం కట్టెనా?.

2 లో..

**ఇల్లందు టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 27న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనుండడంతో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్ టియుసి, సిఐటియు, బిఎంఎస్, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు సంఘాలకు చెందిన కార్మిక సంఘ నేతలు ఆయా మైన్‌లలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సింగరేణి కోల్డ్ బెల్ట్ ఏరియాలకు సంబంధించిన ఆరు జిల్లాలలో 11 ప్రాంతాలలో విస్తరించి ఉన్న బొగ్గు భావులకు సంబంధించి ఆరుసార్లు ఎన్నికలు జరగగా అందులో ఏఐ టియుసి మూడుసార్లు, టీబీజీకేఎస్ రెండు సార్లు, ఒక్కసారి ఐఎన్ టియుసి గెలిచాయి.

## చీకటి సూర్యుల కాలనీలను కట్టిస్తాం

-సొంతింటి కల నెరవేరుస్తాం
-గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ ను గెలిపించండి
-ఏబికేఎంఎస్ కార్యదర్శి మాధవ నాయక్



2 లో..

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** చీకటి సూర్యుల కాలనీలను కట్టిస్తామని, కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ , సిపిఆర్ఎంఎస్ ,ఎన్ఈ సభ్యులు పి. మాధవ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ సత్తుపల్లి సమంత సిఎస్ పి ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలో ఏరియా కార్యదర్శి వి నాగప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

## అర్హులైన పేదలు కు కొత్త రేషన్ కార్డులు ఇస్తారా?

-కొత్త రేషన్ కార్డులు ఇస్తారా?
-అనర్హులను తొలగిస్తారా...?



3 లో..

## రాష్ట్ర మంత్రి తుమ్మల నిర్ణయింపై హర్షం



2 లో..

## వైద్యాధికారి నిర్లక్ష్య ధోరణి

-వైద్యాధికారి తీరుపై
మండిపడుతున్న ప్రజలు




3 లో..

# వలసలతో సింగరేణి ఎన్నికలలో ఐఎన్‌టియుసి గట్టెక్కేనా?

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సింగరేణి కాల్ బెల్ట్ ఏరియాలకు సంబంధించి 39 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. 2017 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 11 ప్రాంతాలలో జరిగిన సింగరేణి ఎన్నికలలో టీబీజీకేఎస్ కు 9చోట్ల, ఏఐటియుసికి మద్దతునిచ్చిన ఐఎన్టీయూసీకి కలిపి రెండు చోట్ల సింగరేణి కార్మికులు పట్టం కట్టారు. దీంతో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి,సింగరేణి కార్మికులు పట్టం కట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా సింగరేణి కోల్డ్ బెల్ట్ కు టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ప్రకటించబడింది. 2023 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి లోకల్ లోను రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఏఐటీయూసీ నుండి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నుండి కార్మికులను ప్రభావితం చేసే నాయకులు పెద్ద ఎత్తున ఐఎన్‌టియసికి వలసలు ప్రారంభమయ్యాయి. దీంతో ఐఎన్ టియుసి కే కార్మికులు పట్టం కట్టే ఆలోచనలో ఉన్నట్టుగా తెలుస్తుంది. గతంలో 2017 వ సంవత్సరంలో సింగరేణి ఎన్నికలు జరిగే సమయములో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లో జీరో పర్సెంట్ క్యాడర్ ఉండేది. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోవడంతో ఆనాడు ఉన్న టిఎన్ టియుసి నాయకత్వం కేడర్ అంతా టీబీజీకేఎస్ లో చేరింది. ఐఎన్ టియుసి కార్మికులు సహితం టీబీజీకేఎస్ లో చేరారు. దీంతో టీబీజీకేఎస్ బలమైన సంఘంగా అవతరించి 2017 లో జరిగిన సింగరేణి ఎన్నికలలో తొమ్మిది చోట్ల విజయం సాధించి సింగరేణి గుర్తింపు సంఘగా ఎన్నుకోబడ్డది. నాలుగు సంవత్సరాలకు ఒకసారి సింగరేణి ఎన్నికలు జరగాల్సి ఉండగా అధికార పార్టీ టిఆర్ఎస్ ప్రభుత్వంకు సింగరేణి అధికారులు తలొగ్గి కాలయాపన చేస్తూ కోర్టు మొట్టికాయలతో నేడు సింగరేణి ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రస్తుత సింగరేణి గుర్తింపు సంఘ




గెలుపు గుర్రం ఎవరని విపక్ష ట్రేడ్ యూనియన్ నేతల మాటలను పరిశీలిస్తే ఒకింత అధికార పార్టీకి చెందిన ఐఎన్‌టియుసి కె కార్మికులు పట్టం కట్టే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఎందుకంటే ఉద్దండులైన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,బట్టి విక్రమార్క ముగ్గురు ఉన్న ఈ ప్రాంతంలో వేరే ట్రేడ్ యూనియన్ ని రాకుండా గెలవకుండా తాయిలాలతో బహుమతులతో ఐఎన్ టియుసిని ఇల్లందు, కొత్తగూడెం,మణుగూరులో పెద్ద మెజార్టీతో గెలిపించుకునే పరిస్థితి కనపడుతుంది. బెల్లంపల్లి,మందమర్రి, భూపాలపల్లి ఆర్ జి,వన్, టూ, త్రీ మైన్ లలో ఇప్పటికే టీబీజీకేఎస్ ఏఐటియుల నుండి వస్తున్నాయని ఎన్నికల నాటికి వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. రాష్ట్రంలో అధికారం మార్పిడికి ముందు ఏఐటియుసి అన్ని మైన్ లలో బలమైన క్యాడర్ కలిగి ఉండడమే కాక కార్మికులలో సైతం పోరాట పటిమ కలిగిన ఏఐటీయూసీ నే గెలిపించాలనె ఆకాంక్ష ఆ పరిస్థితుల్లో ఉన్నప్పటికీ నేడు రాష్ట్రంలో జరిగిన అధికారిక మార్పిడి వలన కాంగ్రెస్ గాలిలో ఊపులో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా ఉన్న ఐఎన్‌టియుసి నే గెలుపు గుర్రంగా కనబడుతుందనేది కొన్ని ట్రేడ్ యూనియన్ నాయకుల మనోభావాలను తెలియజేస్తుంది . ప్రస్తుత పరిస్థితులలో సింగరేణి ఎన్నికలు ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగాక ఏఐటీయూసీ, టీబీజీకేఎస్ రెండు మూడు స్థానాలకే పరిమితం అయ్యేటట్టు ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. స్థానిక ఎమ్మెల్యేల ప్రభావంతో సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలలో కార్మికులు అత్యధిక శాతం ఐఎన్టియుసికే మద్దతు ఇచ్చే అవకాశం కనబడుతుందని పరిశీలికులు భావిస్తున్నారు. ఇక ఇల్లందు విషయానికొస్తే సింగరేణి కార్మికులు అటు కోయగూడెం ఇల్లెందు మైన్, డిప్యూటేషన్ అంతా కలిపి సుమారు 602 మంది కార్మికులు పనిచేస్తుండగా 300 పైన ఓట్లు వచ్చిన కార్మిక సంఘం గెలుపు దిశగా పయనిస్తుందనేది అందరికి తెలిసిన విషయమే. గతంలో ఇల్లందు సింగరేణిలో పనిచేస్తున్న కార్మిక పోరాట యోధుడు కే. సారయ్య ప్రస్తుతం ఇల్లందు సింగరేణి కార్మికుడిగా రిటైర్ కావడం కార్మికులతో రెగ్యులర్గ బావులలో కనిపించకపోవడం వలన కార్మిక లలో కొంత పట్టు గతంలో మాదిరిగా ఉండకపోవచ్చు అని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఏఐటీయూసీ, ఐఎన్‌టిసి మధ్యన పోరాటం ఉండవచ్చునని ఇల్లందు కార్మికులు విపక్ష నేతలు భావిస్తున్నారు. ఈ సందర్భంగా కార్మిక నేతలను కదిలించగా ఐఎన్‌టియుసి నేత లింగాల జగన్నాథం వార్ వన్ సైడే ఉంటుందని ఐఎన్‌టియుసి గెలుస్తుందని ఆయన అంటున్నారు. ఐఎన్టీయూసీకి క్యాడర్ లేదు. బలము లేదని కార్మికుల గొంతుకై పోరాడే ఏఐటీయూసీ ని కార్మికులు గెలిపిస్తారని సునాయాసంగా గెలుస్తామని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులకు టీబీజీకేఎస్ తరపున చేసిన సంక్షేమం కార్మికుల పక్షాన నిలబడి కెసిఆర్ చేసిన సౌకర్యాలను సింగరేణి రక్షించి అభివృద్ధి ప్రధాన నడిపిన తీరును గుర్తించుకొని కార్మికులు టీబీజీకేఎస్ ని గెలిపిస్తారనే ఆశాభావాన్ని ఇల్లందు ఏరియా గుర్తింపు సంఘం యూనియన్ ఉపాధ్యక్షులు సుదర్శన రంగనాథ్ తెలిపారు. ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికలలో కార్మికులు ఎవరి పక్షాన నిలబడతారో వేచి చూద్దాం. ఐ ఎఫ్ టు యు, సి ఐ టి యు, బి ఎం ఎస్, హెచ్ ఎం ఎస్, తదితర ట్రేడ్ యూనియన్ లు బరిలో ఉండి విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. సింగరేణి కార్మికులు ఈనెల 27న ఏ ట్రేడ్ యూనియన్ ను గుర్తింపు సంఘం యూనియన్ గా సింగరేణి కార్మికులు తేలుస్తారో వేచి చూడాల్సిందే మరి. “

## చీకటి సూర్యుల కాలనీలను కట్టిస్తాం





ఈ సమావేశంలో ఏబికేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసిఐ , సిపిఆర్ఎంఎస్,ఎన్ఈ సభ్యులు పి. మాధవ నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి టి ఎస్ పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా 40 వేల కార్మిక కుటుంబాలకు నివాస యోగ్యమైన జిల్లా కేంద్రాలలో 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు చేయిస్తామన్నారు. ఇండ్ల నిర్మాణానికి రూ 20 లక్షల వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. గత ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేస్తానని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి నీరు కార్చారని ఆవేదన వ్యక్తంచేశారు. సింగరేణి కార్మికులను సైనికులతో సమానమని చీకటి సూర్యులని అసెంబ్లీ సాక్షిగా ఎన్నో మాటలు చెప్పిన ఇప్పటివరకు సొంతింటి పథకాన్ని అమలు చేయలేక పోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆయా సంస్థల పేర్లతో కాలనీలు కనిపిస్తాయి కానీ సింగరేణి కార్మికుల కాలనీలు ఎక్కడ కనిపించవన్నారు. ఈ దేశానికి వెలుగునిచ్చుటకు అత్యంత ప్రమాదకరమైన చావు నోట్లో కెళ్ళి భూగర్భగనుల్లో పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులకు సొంతింటి పథకం నెరవేరాలంటే సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బి ఎం ఎస్ కాగడ గుర్తుపై ఓటేసి గెలిపించాల్సిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కేంద్ర కార్యవర్గ సభ్యులు సంగం చందర్,ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఏరియా కార్యదర్శి వి నాగ, జె. వి. ఆర్ ఓసీ పిట్ సెక్రటరీ ఉప్పు శ్యామ్ సుందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మల్ల రెడ్డి, ఐత రవి, శ్రీకాంత్, చారి, హతిరామ్ , సింగరేణి పెన్షన్ అసోసియేషన్ సభ్యులు వి ఎన్ మూర్తి, రాజమౌళి, అల్లి ప్రకాష్, భీమా, తదితరులు పాలొగొన్నారు.

## వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల

**– మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం మార్కెటింగ్, సహకారం, చేనేత వస్త్రాలు మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు హైదరాబాద్‌లోని సచివాలయంలో 3వ ఫ్లోరులో శుక్రవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా తన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియచేశారు.



# రాష్ట్ర మంత్రి తుమ్మల నిర్ణయింపై హర్షం





**– వ్యవసాయానికి ఉపయుక్తంగా ఉన్న ఫైల్‌పై తుమ్మల సంతకం**

**– జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏడుకొండలు**

చంద్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొలిసారిగా వ్యవసాయ రంగానికి ఉపయుక్తంగా ఉన్న ఫైల్స్‌పై సంతకం చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప్పతల ఏడుకొండలు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన ఛాంబర్‌లో తొలిసారిగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ సంతకాలు చేశారని తెలిపారు. పామాయిల్‌కు సంబంధించి రెండు ఫైల్స్‌పై సంతకం చేయడంతో 110 మంది రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే కంప్యూటర్ కో-ఆపరేటివ్ సిస్టమ్‌పై 3వ సంతకం చేశారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పామాయిల్ వ్యవసాయరంగానికి ప్రాధాన్యతనివ్వడం జరిగిందన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగం భవిష్యత్తులో ఎంతగానో ఎదిగే అవకాశాలున్నాయని ఆయన తొలిసారిగా పామాయిల్ రంగానికి ప్రాధాన్యతనివ్వడం పట్ల ఏడుకొండలు హర్షం వ్యక్తం చేశారు.

# అర్హులైన పేదలు కు కొత్త రేషన్ కార్డులు ఇస్తారా?

**-కొత్త రేషన్ కార్డులు ఇస్తారా?**
**-అనర్హులను తొలగిస్తారా...?**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ఆరోగ్యశ్రీ మొదలు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు లబ్ధిదారులుగా ఉండాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు (ఆహారభద్రత కార్డులు) జారీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు తో కొత్త రేషన్ కార్డులు జారీకి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసు కుంటారనే విషయంలో ఆసక్తితో పేదలు ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు కోసం ఎన్ని విజ్ఞప్తులు వచ్చినా, ఇప్పటికే రాష్ట్రంలో 90 లక్షలకు పైగా కార్డులు ఉన్నాయనే కారణంతో ఆ దిశగా దృష్టి పెట్టలేదని తెలుస్తుంది. అప్పటి నుంచి కొత్తగా దరఖాస్తులు ఆహ్వానించలేదు. ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారు, ఈ పదేళ్లలో జన్మించిన పిల్లల పేర్లు కూడా కార్డుల్లో చేర్చలేదు. రేషన్ కార్డులకు మండల తాసిల్దార్లకు నిరుపేదలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం పరిమిషన్ లేకపోవడంతో తాసిల్దారు ఆఫీసులలో లక్షల దరఖాస్తులు అలాగే ఉండిపోయినాయి. చనిపోయిన వారి పేర్లు మాత్రమే ఎప్పటికప్పుడు తొలగించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆహారభద్రత కార్డులు 90.14 లక్షలు ఉన్నాయి. ఇందులో జాతీయ ఆహార భద్రత చట్టం ( ఎన్ఎఫ్ఎస్ఏ) కింద 54.48 లక్షల కార్డులు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆహారభద్రత కార్డులు 35.66 లక్షలు ఉన్నాయి. ఇవి కాకుండ అంత్యోదయ అన్నయోజన కింద 5.62 లక్షల కార్డులు, అన్నపూర్ణ పథకం కింద 5,211కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల పరిధిలో 2.83 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారు. రాష్ట్రంలో ఉన్న జనాభా, ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుంటే ఈ కార్డుల లబ్ధిదారుల్లో 20 శాతం వరకు అనర్హులే ఉన్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వం గతంలో తెలుపు, గులాబీ రేషన్ కార్డులు ఉండేవి. 2014లో కేంద్ర ప్రభుత్వం గులాబీకార్డులను పూర్తిగా ఎత్తివేసి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బీపీఎల్)వారికే ఆహారభద్రత కార్డులు జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన రేషన్ కార్డులు పొందలేని వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆహారభద్రత కార్డులు ఇచ్చింది. ఈ లెక్కన రాష్ట్రంలో 90.14 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండగా, లబ్ధిదారుల సంఖ్య దాదాపు 2.83 కోట్లు, రాష్ట్ర జనాభానే 4 కోట్లు అనుకుంటే సుమారు 3 కోట్ల మంది ఆహారభద్రత కార్డులకు అర్హులుగా ఉన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేయాల్సి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విధివిధానాలు రూపొంది స్తుందనేది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుత రేషన్ కార్డులలో అర్హులైన వారిని మాత్రమే కొనసాగించి, కొత్తగా బీపీఎల్ పరిధిలోకి వచ్చే వారికి కార్డులు జారీ చేస్తారా లేక ఉన్న వాటి జోలికి వెళ్లకుండా కొత్తగా అర్హులను గుర్తిస్తారా చూడాలి. గుర్తించింది. అయితే అనర్హుల నుంచి కార్డులను ఏరివేత ప్రక్రియ ప్రారంభిస్తే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందనే కారణంగా యథాతథ స్థితి కొనసాగించి అర్హులైన కొత్తవారికి ప్రాధాన్యత కల్పిస్తారా? రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డులు ఇస్తుందా పాత రేషన్ కార్డులు కొనసాగిస్తుందా అంటూ అర్హులైన నిరుపేదలు ఎదురుచూస్తున్నారు.

## పొంగులేటి,తుమ్మలను కలిసిన మైనారిటీ నాయకుడు సయ్యద్ సర్దార్





దమ్ముపేట, సూర్య (మేజర్న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , వ్యవసాయ శాఖ,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నియోజకవర్గ మైనార్టీ నాయకులు, సయ్యద్ సర్దార్ మంత్రుల ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించి నియోజకవర్గ ముస్లిం మైనార్టీల పక్షాన శు భాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రానికి ముగ్గురికి రాష్ట్ర మంత్రులుగా స్థానం కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్‌రెడ్డికి అశ్వారావుపేట నియోజకవర్గం నుండి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ల శాఖల పాలనలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

చుంచుపల్లి, సూర్య,(మేజర్ న్యూస్) – మండలపరిధిలోని బాబు క్యాంపు గ్రామపంచాయతీ పరిధిలో గల వాసవి సూపర్ మార్కెట్‌లో చుంచుపల్లి మండల ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు వెచ్చ అశోక్ కుమార్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చ్ 16వ తేదీన గురువయ్య మహాలక్ష్మి దంపతులకు నెల్లూరు లో జన్మించారని, వారి విద్యాభ్యాసం ఉమ్మడి మద్రాస్‌లో జరిగిందని, తరువాత ఇంజనీరింగ్ విద్య ముంబైలో జరిగిందని తెలిపారు. మహాత్మా గాంధీ స్థాపించిన సభర్మతి ఆశ్రమంలో గాంధీ శిష్యుడుగా చేరి భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. మద్రాస్ లో తెలుగు వారు పడుతున్న బాధలు చూసి బాషా ప్రాతిపదికన సెపరేట్ రాష్ట్రము కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారన్నారు. అయన దీక్షలో ఉండగానే 1952 డిసెంబరు 15వ తేదీన మృతి చెందారని తెలిపారు. 1953లో అప్పటి ప్రధాన మంత్రి నెహ్రూ కర్నూల్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించారని తర్వాత హైద్రాబాద్ ను రాజధానిగా మార్చారని తెలిపారు. 15 డిసెంబర్ పొట్టి శ్రీరాములు వర్ధంతి తెలుగు రాష్ట్రాలలో జరుపు కోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, దాచేపల్లి హరికృష్ణ, వెచ్చ అశోక్ కుమార్, వారణాసి బాబు, కళ్యాణ్, పాల్గొన్నారు.



## చిన్నారి మేధ నాట్యానికి ఫిదా..

**-ముక్కోటి ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మేధా నాట్యం**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భారత దేశ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే నాట్య నృత్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన చిన్నారి మేధా విశేషంగా రాణిస్తుంది. విద్యార్థి దశలో కేవలం విద్యకే ప్రాధాన్యతమిస్తూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్న రోజుల్లో విద్యతో పాటు సాంస్కృతి కలలపై కూడా ఉన్న మక్కువతో భర్త నాట్యాన్ని నేర్చుకుంటూ అతి చిన్న వయసులోనే కళా వేదికలపై ప్రదర్శన నిర్వహిస్తున్న మేధా నాట్యాన్ని చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. భద్రాచలం పట్టణంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న ముక్కోటి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి మిధుల స్టేడియంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారి మేధా ప్రదర్శించిన నృత్యం పలువురుని ఆకట్టుకుంది. అతి చిన్న వయసులోనే నృత్యాన్ని ప్రదర్శించడమే కాక మేధా చూపిస్తున్న హావభావాలు సాంస్కృతిక ప్రియులను కట్టిపడేస్తుంది. చిన్నారులను దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే నాట్య నృత్యం వైపు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రతి ఒక్కరి ఈ సందర్భంగా అభినందించాల్సిందేనని పలువురు అభిప్రాయపడుతున్నారు. చిన్న వయసులోనే నాట్య నృత్యంలో ప్రతిభను కనబరుస్తున్న మేధా భవిష్యత్తులో విద్యతో పాటు నాత్య నృత్యంలో కూడా రానించాలని పట్టణ ప్రముఖులు జీఎస్ శంకర్రావు ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మేధా నృత్యాన్ని శంకర్రావు ప్రత్యేకంగా అభినందించారు.

## నర్సరీ పనులు వేగవంతం చేయాలి



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – పంచాయతీ నర్సరీలో మొక్కల పెంపకం పనులు వేగవంతం చేసి హరితహార కార్యక్రమానికి మొక్కలు సిద్ధమయ్యేలా కార్యచరణ రూపొందించుకోవాలని మండల ప్రత్యేక అధికారి (ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారి) అనసూర్య అధికారులకు సూచించారు. శు క్రవారం మండలంలో ఆమె పర్యటించి పలు పంచాయితీ నర్సరీలు ,డంపింగ్ షెడ్లను పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సరీ పనుల్లో జాప్యం లేకుండా తరగతిగా పనులు చేయాలని, బ్యాగులు నింపే మట్టి, ఇసుక నాణ్యమైనవి వినియోగించాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో డి అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులున్నారు.

# ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలి



–తహాశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన కార్మికులు

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులు ఎంతో నష్టపోతున్నారని ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని ఆటో యూనియన్ నాయకులు కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వంపై నిరసన తెలిపి సుమారు 200 ఆటోలతో ర్యాలీ చేసి తహాశీల్దార్ డి జగదీశ్వర్ ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు యాదల జములయ్య మాట్లాడుతూ 2020 కరోనా ప్రభావంతో ఆటో కార్మికులు ఎంతో ఆర్థికంగా చితికిపోయారని, ఇప్పుడిప్పుడే ఆటో లలో ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులకు చాలా ఇబ్బంది కలుగుతుందని, ఆటోలలో ప్రయాణించే వారు లేక ఆటో బతుకులు చితికి పోతున్నాయని, ప్రభుత్వం ఆర్టీసీ బస్సు మహిళల ఉచిత ప్రయాణంపై పున ఆలోచన చేయాలని, ఆటో కార్మికుల మీద దయచూపి ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నామన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పిట్టల అర్జున్ రావు, జంగిలి వెంకటరత్నం, ఆటో కార్మికులు సురేష్, చెన్నారావు, వెంకటేశ్వరరావు, రామారావు, శంకర్, పాషా, వీరస్వామి, నర్సింహారావు, కిషోర్, జానీ, కృష్ణ, యాలాద్రి, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**–ఆటో డ్రైవర్లకు జీవనభృతి చెల్లించాలి**

**–బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్) – ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని,వారికి జీవనభృతి చెల్లించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన బహుజన కార్మిక విభాగం జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు.నూతన రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వలన ఆటో కార్మికులు ఆటోలను నడపలేక కనీసం కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారనీ,వేలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుంచి డ్రైవర్లకు కనీస వేతన జీవో విడుదల చేయలేదని గుర్తు చేశారు.డ్రైవర్లకు కనీస వేతనం జీవో 25 విడుదల చేయాలని,ట్రాఫిక్ చాలన్లు రద్దు చేయాలని,ప్రతీ ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందచేయాలని,ఏ షరతులు లేకుండా డ్రైవర్లకు రూ.10 లక్షల భీమా అమలు చేయాలన్నారు.రవాణా వాహనాలపై సింగిల్ పర్మిట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సాయి,చేనిగారపు నిరంజన్ కుమార్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యాధికారి నిర్లక్ష్య ధోరణి

**–వైద్యాధికారి తీరుపై మండిపడుతున్న ప్రజలు**




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని సులానగర్ ప్రభుత్వ వైద్యశాలలో విచిత్ర లీలలు కొనసాగుతున్నాయి కూతురి స్థానంలో తండ్రి విధులు నిర్వహణ రోగులను వైద్యం అందించవలసిన అధికారులకు బదులు వాచ్ మేనే అంతా తానై వైద్యాన్ని అందిస్తూనాడు. వైద్యశాల వైద్యాధికారి నిర్లక్ష్య ధోరణి వలనే వైద్యశాల అస్తవ్యస్తంగా మారిందని మండల ప్రజలు వైద్యాధికారిపై మండిపడుతున్నారు.ప్రస్తుత సమాజంలో వైద్యులనే భగవంతుని కంటే ఎక్కువగా ఆరాధిస్తున్నారు. ఎందుకంటే భగవంతుడు కూడా కాపాడలేని ప్రాణాన్ని నయం చేయలేని రోగాలను ఒక డాక్టర్ మాత్రమే చేయగలుగుతున్నారని కనుక ముందుగా ప్రతి ఒక్కరు డాక్టర్ నే మొక్కుతారు. కానీ టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రభుత్వ వైద్యశాలలో విచిత్ర సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. సులానగర్ వైద్యశాలలో వైద్యాధికారి బదులు వాచ్ మెన్ నే వైద్యం అందిస్తారని వైద్యశాలకు డాక్టర్ వస్తారో రారో కూడా తెలియదని వైద్యశాలలో పనిచేసే అధికారులు ఎప్పుడు వస్తారో అసలు వస్తారో రారో కూడా తెలియదని వైద్యశాలను అస్తవ్యస్తంగా మార్చారని మండల ప్రజలు వైద్యాధికారిపై మండిపడుతున్నారు. వైద్యశాలలో కూతురి స్థానంలో తండ్రి విధులు నిర్వహిస్తున్నారని వైద్యాధికారికి తెలిసినప్పటికీ గత రెండు నుంచి మూడు సంవత్సరాల నుండి వైద్యాధికారి పట్టించుకోకపోవడం గల కారణాలను మండల ప్రజలు వైద్యాధికారిపై అనేక అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. వైద్య కేంద్రంలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై మండల ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు. వైద్యశాలలో కొంతమంది అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ దాని అదునుగా చేసుకొని మరికొందరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పట్టించుకోవలసిన వైద్య అధికారి పట్టించుకోకపోవడంతో వైద్య కేంద్రం అస్తవ్యస్తంగా మారిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. వైద్యశాలకు రోజుకి ఎంతోమంది వస్తున్నప్పటికీ సరైన వైద్యం అందించడం లేదని వైద్యం అందించవలసిన అధికార యంత్రాంగం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని మండల ప్రజలు వైద్యాధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తున్నారు. వైద్యాధికారి మాత్రం తనకు ఏమి సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు మండలంలో జోరుగా వినిపిస్తున్నాయి. వైద్యం కొరకు వస్తున్న ప్రజలపై కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. సులానగర్ వైద్యశాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాలని వైద్యశాలలో జరుగుతున్న వ్యవహార శైలిపై దృష్టి సారించాలని మండల ప్రజలు జిల్లా స్థాయి అధికారులను కోరుతున్నారు.

# మీచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలి..



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవల కురిసిన మీ చౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులని ఆదుకోవాలని, కౌలు రైతులకి నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టీయు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గుగులోతు రామచందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాత్రింబవళ్లు కష్టపడి అప్పులు చేసి, తాలి పుస్తెలు తాకట్టు పెట్టి పెట్టుబడి పెట్టుకున్న రైతుల పంటలు ఒక్కసారి నేలమట్టం కావడంతో రైతులు అయోమయ పరిస్థితిలోకి నెట్టపడ్డారని అన్నారు. కష్టపడి సాగు చేసుకున్న పంట ఒక్కసారి నేలమట్టం కావడంతో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వాఅధికారులు తక్షణమే దెబ్బతిన్న పంటలను సర్వే చేయాలని కౌలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింత శ్రీరాములు, సమ్మయ్య, లక్ష్మీ, పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ నిర్వహణలో యువత భాగస్వాములు కావాలి



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు నిర్వహించనున్న 28 వ నెహ్రూ కప్ అంతరాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల నిర్వహణలో యువత భాగస్వామ్యం కావాలని నెహ్రూ కప్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. భద్రాచలంలో జరిగిన సమావేశంలోవారు మాట్లాడారు. డిసెంబర్ 26,27 తేదీలలో స్నేహపూర్వక మ్యాచులు ఉంటాయని పేర్కొన్నారు.28 నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడా జట్లతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈసారి మొత్తం 24 టీములు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.టోర్నమెంట్ విజయవంతం చేయటానికి అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు తోటమాల బాలయోగి, నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్ములూరి శ్రీనివాస్, కోశాధికారి కుంచాల సదానందం ( సిద్దు ), సభ్యులు పాషా,లల్లు,ఆర్.కె, పప్పు ప్రసాద్,చందు,గోపి, తేజ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ హుండీ ఆదాయ లెక్కింపు

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్న్యూస్) – మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బేల్ సింగ్ ఆధ్వర్యంలో హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమం ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ అక్టోబర్ 5 నుండి హుండీ ఆదాయం రూ 1 లక్ష 91 వేల 39 లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హార్ట్ & డయాబెటిక్ ప్యాకేజీ

## -ఖమ్మం దుర్గా విరించి

## -హార్ట్ & డయాబెటిక్ హాస్పిటల్

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**




డిసెంబర్ 15 ఖమ్మం నగరం దుర్గా గురించి హార్ట్ అండ్ డయాబెటిక్ హాస్పిటల్ వారి లెనిన్ నగర్ ఎన్ఎస్ టి రోడ్, ఖమ్మంలో గల హార్ట్ మరియు డయాబెటిక్ ప్యాకేజీ క్రిస్టమస్ నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఖమ్మం జిల్లా పరిసర ప్రాంత ప్రజలు ఈయొక్క హార్ట్, డయాబెటిక్ ప్యాకేజీని సద్వినియోగం చేసుకోగలరని డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈసీజీ టు డి, ఈసిహెచ్ఓ, ఎఫ్ బిఎస్/ప్లంబు. లిపిడ్ ప్రొఫైల్ డాక్టర్ కన్సల్టేషన్ రూపాయలు 2500 విలువగల పరీక్షలు కేవలం 599 రూపాయలకు చేయబడును. ఈ ఆదివారము తేదీ 17



డిసెంబర్ 2023 సమయం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం మధ్యాహ్నం రెండు గంటల వరకు మాత్రమే ఈ కార్యక్రమంలో డాక్టర్ గుదిగొండ కిరణ్ కుమార్, డాక్టర్ జగదీష్, డాక్టర్ కృష్ణ సిరిపురపు, డాక్టర్ అశోక్, డాక్టర్ ప్రణయ్ తదితరుల డాక్టర్ల చే కార్యక్రమం నిర్వహించబడును కావున ఖమ్మం పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని డాక్టర్ గుదికొండ కిరణ్ కుమార్ తెలియజేశారు

# తుమ్మల, భట్టి, ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మల్లి బాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులుమల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ల ను హైదరాబాదులోని వారి కార్యాలయాలలో కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు వారిని ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కలిసి పుష్పగుచ్చం అందించి , శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. తదనంతరం మల్లి బాబు యాదవ్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం అని, తెలంగాణ రాష్ట్ర నిరంకుశ గడీల పాలన ను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని, ముఖ్యంగా ఖమ్మం జిల్లా నాయకులు చాలా కీలక పాత్ర పోషించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి క్యాబినెట్ లో ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యతనిచ్చి మంత్రివర్గంలో ప్రధాన శాఖలు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన ఆరు హామీలల్లో రెండు హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చారని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా 100 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని, అధికారం చేపట్టిపట్టుమని పది రోజులు కూడా కాకుండానే హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సింది





పోయి తమ ఉనికి ఎక్కడ కోల్పోతామో నన్న భయం తో బిఆర్ఎస్ నాయకులు తమ పాత బుద్ధి పోనిచ్చుకోక, ఇంకా అధికారంలో ఉన్నావేమో నన్న ధ్యాసలో మాట్లాడుతున్నారని, ఈ పద్ధతిని ఇకనైనా మార్చుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వాగదాని పుల్లారావు గంగదేవుల లోకేష్ యాదవ్, కమర్థపు మురళి నాగ సీతారాములు, తోటకూరి శివయ్య, షేక్ పతే మహమ్మద్,వడ్లమూడి దుర్గాప్రసాద్,మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్, ప్రభాకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# బస్సు సౌకర్యం కల్పించండి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

## బొంతు రాంబాబు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరామహిళలకు ఉచిత బస్సు సౌకర్యం "అభినందనీయం "అదే సందర్భంలో గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా సిపిఎం కార్యాలయం లో బాణాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ వైరా మండలం లో కేవలం ఆరు గ్రామాలకు మాత్రమే బస్సు సౌకర్యం ఉందని మరో 19 గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని ప్రభుత్వం రెండు రూట్ల లో "వైరా నుంచి సిరిపురం మీద గా నేమలి , నేమలి నుంచి గన్నవరం మీదుగా ఖమ్మం బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఎక్కువ మంది ప్రజలకు సేవలు అందించడం



జరుగుతుందని అన్నారు, గ్రామాలకు లింక్ రహదారులు మర్మతులకు నోచుకోక పోవడం తో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. లింక్ రహదారులు మర్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, నాయకులు షేక్ షైనాభీ, నల్లమల కోటేశ్వరరావు, మేడా శరాబంధి రహెనా, మజీద్ బీ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను సన్మానించిన

## -ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు

## -అర్వికట్ల ప్రేమ్ కుమార్

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 15 రఘునాథ పాలెం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు అరవికట్ల ప్రేమ్ కుమార్ హైదరాబాదులోని క్యాంపు ఆఫీసు ప్రజా భవన్లో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, బండి నాగేశ్వరరావు, అర్వికట్ల సుధీర్, ఉప్పెర్ల రామయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, మండల మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టే రాజు రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను కలిసిన కాంగ్రెస్ పార్టీ లీడర్లు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ఖమ్మం నియోజకవర్గం నుంచి శాసనసభ ఎన్నికల లో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి వ్యవసాయ శాఖ మంత్రి గా హైద్రాబాద్ లోని సెక్రెటరీయేట్ లో తుమ్మలకు కేటాయించిన ఛాంబర్ లో శు క్రవారం అధికారిక బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో హైదరాబాద్ లోని సెక్రెటరీయేట్ లో తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో పార్టీ సీనియర్ లీడర్ శెట్టి రంగారావు,లీడర్లు నల్లమల వేణు,సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి,దమ్మలపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 71వ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం తరపున పిఎస్ఆర్ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోళ్ల రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ తెలుగు మాట్లాడే తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరజీవి పొట్టి శ్రీరాములు తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలు సైతం త్యాగం చేసి అమరజీవులైనారు అట్టి నాయకుడు కోసం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాజధాని నగరాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు కి శాంతివనం ఏర్పాటుచేసి కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం తరపున డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ పాలకవర్గం సభ్యులు గుమ్మడవల్లి శ్రీనివాస్ , మోసెట్టి వరప్రసాద్ , గుంటుపల్లి దివాకర్ గుప్త , బూర్లె పుల్లారావు , నకిరేకంటి సతీష్ , ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంఘాల వైస్ చైర్మన్ లు తూములూరు లక్ష్మీ నరసింహారావు , రాయపూడి రవికుమార్ , రాయపూడి జయరాం , ఎడమ కంటి రామారావు , ఎర్రం రామకృష్ణ , కైలాసపు శ్రీనివాసరావు మరియు కొంతమంది ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన సదస్సు







కల్లూరు డిసెంబర్15(సూర్య న్యూస్):
కల్లూరు మండల ఉషోదయ మండల మహిళా సమాఖ్య స్త్రీశక్తి భవనం సర్ప్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల అనుసరించి మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు సర్వీస్ పథకం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాలను డిసెంబర్ 9న ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. నూతనంగా ప్రభుత్వ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం, ఆరోగ్య శ్రీ కార్యక్రమాల పైన గ్రామ దీపికలకు, గ్రామ సమాఖ్య సభ్యులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా తహశీల్దార్ పులి సాంబశివుడు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రవికుమార్, ఏపీఎం .ఎం. వెంకట రామారావు పాల్గొని ప్రభుత్వ పథకాలు మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల వారు మహిళలు కల్పించిన పథకాలను సద్వినియోగం చేసుకొని పేద నిరుపేదలు ముఖ్యంగా మహిళలకు బాలికలకు ఎంతో ఉపయోగకరమని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కల్పించిన అవకాశాలను, ఉపయోగించుకొని మహిళ సంఘాలు గ్రామ సమాఖ్యలు ప్రజలు చైతన్య తోటి సంక్షేమం అభివృద్ధి చెందాలని ఈ పథకాల వల్ల కుటుంబాల్లో మహిళలకు ఆర్థిక భరోసా బాలికలు , ట్రాన్స్ జెండర్స్ వారు కూడా ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో పల్లె వెలుగు ఆర్డినరీ మరియు ఎక్స్ప్రెస్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడ నుండి ఎక్కడికి అయినా వారు ప్రయాణించవచ్చును తెలంగాణ రాష్ట్రంలో వారు గుర్తింపు కార్డు ద్వారా జీరో టిక్కెట్ ద్వారా ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ అధికారి ఆనందరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు దానివల్ల ప్రయాణ ఖర్చులు తగ్గుతాయి. మెరుగైన జీవ నం వారి కుటుంబాల్లో ఆర్థిక సుస్థిరత ఏర్పడుతుంది మహిళలకు ఆర్థిక స్వావలంబన ఏర్పడుతుంది. రోజువారీగా వెళ్లే వ్యవసాయ రంగం మరియు వివిధ రంగాలలో పనిచేస్తున్న వృత్తుల మహిళలు వారికి చదువుకునే వారికి మరింత ఉపయోగం ఆర్థిక భారం తగ్గుతుంది. చిన్నచిన్న అవసరాలు తీర్చుకుంటారు బాలికల అక్షరాస్యత మెరుగు పరుచుకొని ఆర్థిక పురోగతి , వైద్యం సదుపాయం అందరికీ అందుబాటులో ఉంటుంది. అదేవిధంగా వైద్యాధికారి రజిని మాట్లాడు తూ.... రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య చేయూత పథకం పేదల నిరుపేదలకు వరం లాంటిదని మెరుగైన జీవన విధానం కోసం జీవితం కోసం వైద్య ఖర్చులు పెట్టుకోలేని వారికి ప్రభుత్వ భరోసా కల్పించిందని వారికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి తెల్ల కార్డు కుటుంబానికి ఉచిత వైద్య సదుపాయం 10 లక్షల గురించి తెలియజేశారు. ఈ సమావేశంలో సర్ప్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన రివ్యూ చేయడం జరిగింది. గ్రామ సమాఖ్యలు ఇంటర్నల్ ఆడిట్, బ్యాంకు లింకేజీ మరియు ఎస్పీవి మీద సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ సి బి ఓ ఆడిటర్ జనార్ధన్, కోఆర్డినేటర్లు పి వెంకటేశ్వర్లు, సిహెచ్ శ్యామల, టీ రాజ్యలక్ష్మి, షేక్ ఫాతిమా, వెంకట్రావమ్మ, ఎస్తేరు ఆనంద్ కుమారి, గాలం రాధా రుక్మిణి, అపర్ణ లక్ష్మి , మండలంలోని గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఈ నెల 20న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

– తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)
ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణ మాదిరిగా హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో జరుగుతున్నటువంటి ధర్నా కార్యక్రమన్ని జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ నాయకత్వంలో మాదిగ మాదిగ ఉప కులాలు ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని (ఏబిసిడి) వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధనకై అలుపెరుగని పోరాటాలు చేస్తున్న మాదిగ జాతి మాదిగ ఉప కులాలకు న్యాయం జరగాలని ఈ శీతాకాల పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వా%శీ% క్షణమే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు ఎన్నికలు వచ్చినప్పుడే మాదిగల ఓట్ల గుర్తున్నాయనీ,ఓట్లు అయిపోయాక మాదిగల గుర్తుకు ఉండరని ,మాదిగల ను మోసం చేసి కమిటీలతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగ జాతికి



ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు ఈనెల 20వ తారీఖున తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాను మాదిగ, మాదిగ ఉప కులాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ అధికార ప్రతినిధి సగుర్తి కోటేశ్వర మాదిగ జిల్లా మహిళా అధ్యక్షురాలు నారా పోగు నాగమణి మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి దుప్పటి ప్రకాష్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు జనక వెంకన్న మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి పిల్లిగుండ్ల ముత్తయ్య మాదిగ యువజన విభాగం నగర కన్వీనర్ ఎల్ వినయ్ కుమార్ మాదిగ హెచ్ వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# డెంగ్యూ జ్వారంతో లాలయ్య మృతి..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..
డెంగ్యూ జ్వారంతో సవల్ల.లాలయ్య( 36)శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన సవల్ల.లాలయ్య గత నాలుగురోజులుగా జ్వారంతో బాధపడుతూ మందులు వాడుతున్న తగ్గక పోవడంతో ఖమ్మంలోని ఓ ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యం పరీక్షలు చేయించగా డెంగ్యూ వ్యాధిగా గుర్తించారని దానితో పాటు కామెర్లు కూడ ప్రభావితం చేయటం తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి భార్య అనూష,ఇద్దరు ఆడపిల్లు వున్నారు.సవల్ల.లాలయ్య కురుమ సంఘం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.జిల్లా నాయకులు,మండల నాయకులు ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులధైర్యంగా ఉండాలని శరవాణిలో కోరారు.

# భర్త ప్రాణాల కోసం భార్య పోరాటం

–నా భర్తకు ప్రాణ దానం చేయండి
–ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు ...
–ప్రాణాపాయ స్థితిలో నిరుపేద యువకుడు.
– బ్రెయిన్ స్ట్రోక్ తో రెండు కిడ్నీలు ఫెయిల్
– మృత్యువుతో పోరాడుతున్న యువకుడు






పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
భర్త ప్రాణాల కోసం భార్య... కుమారుడు ప్రాణాల కోసం తల్లిదండ్రుల పడుతున్న బాధ చూసినవారికి కన్నీళ్లు తెప్పిస్తుంది. కిడ్నీ మార్పిడి కోసం దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆదుకుంటారని ఎదురుచూస్తున్నారు. చిన్న వయసులోనే అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు కిడ్నీలు పాడై ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతూ అచేతన స్థితిలో పడి ఉన్న ఓ పేద యువకుని దీన పరిస్థితి. వివరాల్లోకెళ్తే పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన నాగూర్ పాషా ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూడు నెలల క్రితం సమీరా తో ఉన్నంతలో వివాహం జరిగింది. మూడు నెలలు నూతన జంట సంతోషంగా ఆనందంగా గడిపారు. అంతలోనే వారి జీవితాలపై విధి వెక్కిరించింది కాలం కన్నెర్ర చేసింది. ఎటువంటి చెడు అలవాటలు లేని పాషా కి ఉన్నట్టుండి అకస్మాత్తుగా బీపీ ఎక్కువ బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం హైదరాబాద్ కి తరలించగా హైదరాబాదులోని వైద్యులు రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని తెలిపారు. వైద్యం కోసం ఉన్నది అమ్మి అప్పుచేసి సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. బ్రెయిన్ ఆపరేషన్ కి, కిడ్నీ మార్పిడికి రూ. 20 లక్షలు నుండి రూ. 30 లక్షలు వరకు అవసరం అవుతుందని వైద్యులు తెలిపారు. ఆటో తోలుకొని కుటుంబాన్ని ఏపూట కాపూట గడుపుని బ్రతికే కుటుంబానికి వైద్య ఖర్చులకు డబ్బులు లేక తల్లిదండ్రులు, అతని భార్య దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. సహాయం కోసం ఎవరైనా దాతలు ముందుకొచ్చి తోచిన ఆర్థిక సహాయం అందించి తన భర్త ప్రాణాలు కాపాడండని భార్య సమీరా కన్నీటితో వేడుకుంటుంది. సహాయం చేయదలచిన దాతలు ఫోన్ పే. 8688697877 – 7981859401 కి సహాయం చేయగలరు.

## తుమ్మలను కలిసిన సీతారామారావు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామరాజు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మంత్రి ఛాంబర్ లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలంలోని పలు సమస్యలను మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ప్రచారం.



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

హిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యంగా ఇంటింటికి తిరిగి హిందువులను చైతన్యం చేసే కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లా శివరామకృష్ణ తపోవనం ఆశ్రమానికి చెందిన అశోక తీర్థ స్వామి ఏన్కూరు మండలంలో పర్యటించారు. ఖమ్మం నుంచి ముచ్చర్ల మీదగా తిమ్మారావుపేట, రాజ లింగాల, బిఆర్ పురం, టిఎల్ పేట, ఏనుకూరు గ్రామాలలో పర్యటించి ఇంటింటికి తిరిగి దీపం వెలిగించారు. రాముడి జన్మస్థలం అయోధ్య అని అందరికీ తెలుసునని, అయోధ్య రామాలయ నిర్మాణంలో దేశవ్యాప్తంగా భక్తుల భాగస్వామ్యం ఉందని, 2024వ సంవత్సరం జనవరి నెల సంక్రాంతి నాటికి రాముని దర్శనం కలుగుతుందని ఆయన అన్నారు. అయోధ్య రామాలయ నిర్మాణానికి దేశవ్యాప్తంగా విరాళాలు మట్టిని, ఇటుకలను సేకరించి పంపించటం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రామా, శివాలయ భక్తులు, ధర్మ రక్షకులు, కోలాట భజన బృందాల సభ్యులు పాల్గొన్నారు

## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

**ఏన్కూరు.సూర్య మేజర్ న్యూస్):**

సర్దార్ వల్లభ భాయ్ పటేల్ భారత దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగానిలిచిపోతాయని మండల బిజెపి అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ అన్నారు. బుధవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభ భాయ్ పటేల్ వర్ధంతి వేడుకలను మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషిని శ్లాఘించారు. 550 సంస్థానాలను విలీనం చేసి ఐక్యభారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. అనంతరం రోగులకు డాక్టర్ మౌనిక చేతుల మీదుగా పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా మండల అధ్యక్షుడు రెంటపల్లి నారాయణ, మండల ఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ, నరేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎం. డి. ముస్తఫా



ఖమ్మం సూర్య)మేజర్ న్యూస్)తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయం శాఖ మంత్రి గా పదవీ బాధ్యలను స్వీకరించిన సందర్భంగా సెక్రటేరియట్ లో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎం.డి.ముస్తఫా శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ్మూర్తి నాయక్, సాదు రమేష్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ కు మరమ్మత్తు పనులకు అంతరాయం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనులు చెందుతున్న క్రమంలో పంచాయితీ రహదారి వెంబడి వాహనాల రాకపోకలతో పది రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడంతో సర్పంచ్ భాగం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపడుతున్న పైప్ లైన్ మరమ్మత్తు పనులను పంచాయతీ, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. పైప్ లైన్ వేసే ప్రక్కనే రైల్వే సిగ్నల్ కేబుల్ ఉండడంతో మరమ్మతు పనులకు అంతరాయం ఏర్పడింది దీంతో ఆ శాఖ అధికారులు రైల్వే అధికారులతో చరవాణిలో మాట్లాడి భవిష్యత్తులో ప్రజలకి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా రహదారిపై కల్వర్టు నిర్మించేలా లేదా సిగ్నల్ కేబుల్ కు ఐరన్ పైప్ వేసే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం ఏ గ్రామ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు బాగం నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తుమ్మల, భట్టి, ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించిన మేకల మల్లి బాబు యాదవ్



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ల ను హైదరాబాదులోని వారి కార్యాలయాలలో కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు వారిని ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి , శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

తదనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం అని, తెలంగాణ రాష్ట్ర నిరంకుశ గడీల పాలన ను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని, ముఖ్యంగా ఖమ్మం జిల్లా నాయకులు చాలా కీలక పాత్ర పోషించారని, ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యతనిచ్చి మంత్రివర్గంలో ప్రధాన శాఖలు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చారని, మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా 100 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని, అధికారం చేపట్టిపట్టుమని పది రోజులు కూడా కాకుండానే హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి తమ ఉనికి ఎక్కడ కోల్పోతామో నన్న భయం తో బిఆర్ఎస్ నాయకులు తమ పాత బుద్ధి పోనివ్వక, ఇంకా అధికారంలో ఉన్నావేమోనన్న ధ్యాసలో మాట్లాడుతున్నారని, ఈ పద్ధతిని ఇకనైనా మార్చుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో వాగదాని పుల్లారావు గంగదేవుల లోకేష్ యాదవ్, కమర్థపు మురళి నాగ సీతారాములు, తోటకూరి శివయ్య, షేక్ పతే మహమ్మద్,వడ్లమూడి దుర్గాప్రసాద్,మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్, ప్రభాకర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## "పెళ్లిరోజు " సందర్భాన"ట్రై సైకిల్ అందుచేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరాలో దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించినట్లయితే వారి జీవనాన్ని వారు పోషించుకోగలుగుతారని ఇతరులకు సహాయం చేస్తారని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు, వారి జీవనోపాధికి అవసరమైన వివిధ సామాగ్రి సమకూర్చుతున్నామని ఆయన తెలియజేసినారు. స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి దంపతుల ఇంటి వద్ద వారి కుమార్తె సింధుజ, అల్లుడు జవ్వాజి కృష్ణ తేజ పెళ్లిరోజు పురస్కరించుకొని జింకలగూడెం కు చెందిన షేక్ లాల్బి అనే దివ్యంగురాలు పలువురిని ప్రాధేయపడినప్పటికిని ట్రై సైకిల్ లభించకపోవడంతో లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు దాతల సహాయంతో వెంటనే ఆమెకు మూడు చక్రాల సైకిల్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిల్, వీల్ చైర్ ని లయన్స్ క్లబ్ వైరా ద్వారా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోవైరాలైన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, 13వ వార్డు కౌన్సిలర్ ముళ్లపాటి సీతారాములు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు. చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు,శీలం పిచ్చిరెడ్డి, రామకృష్ణ,పుల్లారావు. గంగాధర్, వసంత,ఉపేందర్, జింకలగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొనిదాతలను అభినందించారు.

## వృద్ధులను అక్కున చేర్చుకోవాలి

**- పెనుగొండ ఉపేందర్ రావు.**




**వైరాసూర్యమేజర్ న్యూస్ ః-**

వృద్ధులు ఒంటరిగా జీవించవలసిన పరిస్థితి వస్తున్నదని అటువంటి వారికి వృద్ధాశ్రమాలు వృద్ధులను అక్కున చేర్చుకొని వారికి అండగా మేమున్నామని వృద్ధాశ్రమాలు ఉంటున్నాయని అటువంటి వారికి లయన్స్ క్లబ్ వైరా వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు నూతనంగా నిర్మించిన మీటింగ్ షెడ్డు నిర్వాహకులు కోరిక మేరకు చెరుకూరి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమార్తె అల్లుడు కాపా వరలక్ష్మి ,వీరభద్రరావు కుమారుడు హరికృష్ణ యు యస్ ఏ వారి ఆర్థిక సహకారంతో రెండు ఫ్యాన్లు అందించిన అనంతరము వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంజరిగినది.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, కాపా వీరభద్రరావు, కట్ల సురేష్ జి. రామకృష్ణ ఆశ్రమ నిర్వాహకులు నరసింహారావు వృద్ధులు తదితరులు పాల్గొనినారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి

## గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించేందుకు చర్యలు జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.మాలతీ





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య ను మరింత పెంచాలని డీయంఅండొచ్చె డాక్టర్ మాలతీ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకే రోజు నలుగురు గర్భిణీలు ప్రసవాల ను చేశారు. ఈ సందర్భంగా వారికి ఆరోగ్య కిట్స్ ను అందించారు. చిన్నారుల ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. హస్పిటల్ లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ హస్పిటల్ లో వైద్యం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక సిబ్బంది వారికి అవగాహన కల్పించాలని - సూచించారు. ప్రసవాలు చేసిన సిబ్బంది ని అభినందించారు. అనంతరం పైనంపలి లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం ను సందర్శించారు. పలుసూచనలు సలహాలు అందించారు.ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దోమల నివారణకు పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.దోమల నివారణకు పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాల్లో జ్వర పీడితులను గుర్తించి రక్త నమోనాలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి కె.జామలారెడ్డి,మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్,కే రాజేష్ సిహెచ్ఓ దుర్గ, ఎస్ ఐ ఓ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి"దనసరిసీతక్క"కు "ఎమ్మెల్యే రాందాస్" కు పుష్పగుచ్చంఅందించిన పమ్మిఅశోక్



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

తెలంగాణ సచివాలయంలో పంచాయతీరాజ్ మంత్రివర్యులు దనసరి సీతక్క ని తన ఛాంబర్ లో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి "పుష్పగుచ్చం"అందించి శుభాకాంక్షలు తెలిపిన వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్.

## కోట వెంకటకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**



దెందుకూరు సొసైటీ అధ్యక్షులు, కోట వెంకటకృష్ణ జన్మదిన సందర్భంగా శుక్రవారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి నవీన్ రెడ్డి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయకుమార్ మరియు వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## వైరా లో శ్రీ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి



వైరాసూర్యమేజర్ న్యూస్:వైరా మున్సిపాలిటిపరిదిలోని పాత బస్టాండ్ లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వైరా పట్టణ మండల కమిటీ తరపున నివాళులు అర్పించడం జరిగింది.ప్రముఖులు. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావ ్రమాట్లాడుతూఆయనచేసిన త్యాగాలగురిమచి కొనియాడారు, కార్యక్రమములో వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డాక్టర్ భూమాత కృష్ణమూర్తి,కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు. రాయల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, శివశంకర్, సుమంత్,, కిషోర్,అవినాష్, నిఖిల్, మిట్టపల్లి కృష్ణవేణి, అన్నపూర్ణ, గీత ,రోజా తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కొత్తూరు దేవాలయం లో చోరీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మొన్న కొరట్లగూడెం.... నిన్న నేలకొండపల్లి... నేడు కొత్తకొత్తూరు గ్రామాలలో దేవాలయాలను టార్గెట్ చేసి చోరీ లకు పాల్పడుతున్నారు. మండలం లోని కొత్తకొత్తూరు లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం లో దొంగ చోరికి పాల్పడ్డాడు. దేవాలయంలో తెల్లవారు జామున చోరబడి దేవాలయం తాళాలు పగలగొట్టి.. దేవాలయం లోని హుండీ ని పగలగొట్టి అందులో ఉన్న నగదు ను చోరీ చేశాడు. ఇదే దేవాలయం లో ఇదే దొంగ గతంలో కూడ చోరి కి పాల్పడ్డాడు. సీసీ పుటేజీ ఆధారంగా ఆ దొంగ ను గుర్తించారు. చోరి విషయం తెలుసుకుని నేలకొండపల్లి ఎస్సై బీ.సతీష్ ఘటనా స్థలం కు చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం క్లూస్ టీమ్ దేవాలయం లో క్షేత్ర స్థాయిలో ఆధారాలు సేకరించారు. మండలం లోని మూడు రోజుల వ్యవధిలోనే మూడు దేవాలయాలలో చోరి జరిగింది. దొంగలుదేవాలయాలను టార్గెట్ చేసుకుని చోరీకి పాల్పడుతున్నారు.మండలంలో ముఠా సంచరిస్తున్నట్లు తెలుస్తుంది. దేవాలయం సూరి పై సమగ్ర విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాలని పూజారి పతంగి పవన్ కుమార్ శర్మ కోరారు.

## మంత్రి తుమ్మలను సన్మానించిన ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అర్వికట్ల ప్రేమ్ కుమార్

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 15 రఘునాథపాలెం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు అరవికట్ల ప్రేమ్ కుమార్ హైదరాబాదులోని క్యాంపు ఆఫీసు ప్రజా భవన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, బండి నాగేశ్వరరావు, అర్వికట్ల సుధీర్, ఉప్పెర్ల రామయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, మండల మైనార్టీ నాయకులు షేక్ ఆరిఫ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొట్టే రాజు రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నా విజయం కోసం కార్పొరేటర్లు చేసిన కృషి అభినందనీయం



**ఖమ్మం సూర్య బ్యూరో** కబ్జాలు లేని ఖమ్మం అభివృద్ధికి కట్టుబడి ఉన్నా ఖమ్మం కార్పొరేటర్ల సమావేశంలో మంత్రి తుమ్మల ఖమ్మం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందడంలో ఖమ్మం కార్పొరేటర్లు చేసిన కృషి అభినందనీయమని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు తెలంగాణా సచివాలయంలో వ్యవసాయ మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన తుమ్మల తన ఛాంబర్ లో ఖమ్మం కార్పొరేటర్లతో తొలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కబ్జాలు లేని ఖమ్మం నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని చెప్పారు.ఖమ్మం నియోజకవర్గ ప్రజలు రికార్డు స్థాయి మెజార్టీ కట్టబెట్టడం తన బాధ్యత ను మరింతగా పెంచిందని అన్నారు. ఖమ్మంలో కార్పొరేషన్ లో కాంగ్రెస్ కార్పొరేటర్లకు అభివృద్ధి పనుల నిధులు కేటాయింపులో ఇప్పటి వరకు జరిగిన వివక్ష సరి దిద్దడానికి తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్పొరేటర్లు కాంగ్రెస్ కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి పార్టీకి మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సూచించారు

## కోటమైసమ్మ హుండీ లేక్కింపు.

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మంజిల్లాకామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీమతి. ఆర్. సమత పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో నిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు, చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీనివాస రావు గార్ల సమక్షంలో విప్పుట జరిగినది. సదరు హుండీలను విప్పగా రూ: 24228/- అక్షరాల ఇరవై నాలుగు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే వచ్చినవి . ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , మోహన కృష్ణ, మరియు సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తొలిమెట్టు, ఉన్నతి , లక్ష్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలుపరచాలి



–జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని, వాటిని పర్యవేక్షించే బాధ్యతను మండల నోడల్ అధికారులు, మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ప్రియాంక అలా ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో అమలవుతున్న తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలును సమీక్షించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు తొలిమెట్టు కు సంబంధించిన 6–నాన్ నెగోషియబుల్స్, అలాగే ఉన్నతి కి సంబంధించిన 8– నాన్ నెగోషియబుల్స్ పై అవగాహన కలిగి ఉండాలని, ఈ విషయాలను ప్రతి పాఠశాలలో ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రతి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాఠ్య పుస్తకం, పీరియడ్ ప్లాన్, వర్క్ బుక్ లను అనుసంధానించుకుంటూ పిల్లలలో కనీస భాషా, గణిత సామర్థ్యాల సాధన కొరకు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు అవసరమైన బోధన అభ్యసన సామాగ్రి సమకూర్చుకొని అర్ధవంతమైన బోధన చేపట్టాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ పరిధిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయిలో మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, పర్యవేక్షణ చేస్తూ తొలిమెట్టు, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలయ్యేటట్లు చూడవలసిన బాధ్యత ఉన్నదని, వారు పరిశీలించిన విషయాలను వెంటనే తెలంగాణా స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలలో గ్రంథాలయ వినియోగం పెరగాలని, దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలలో ఏర్పాటు చేసిన డిజిటల్ టి. వి ల వినియోగానికి సంబంధించిన సాఫ్ట్వేర్ త్వరలో అందుబాటులోకి రాబోతుందని, దీని ద్వారా డిజిటల్ టి. వి ల వినియోగం పూర్తి స్థాయిలో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్ , అకాడెమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజ శేఖర్ పాల్గొన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్‌లో పాల్గొన్న బాలునికి సన్మానం



ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అథ్లెటిక్స్ అర్చరీ విభాగంలో జరిగిన పోటీలలో అర్హత సాధించి, ఆ క్రీడా విభాగంలో పాల్గొన్న మండల పరిధిలోని పాత గంగారం గ్రామానికి చెందిన ఇర్పా ప్రతాప్‌ని గ్రామ సర్పంచ్ వాడే లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాడే లక్ష్మీ మాట్లాడుతూ జాతీయ స్థాయి ఆటల పోటీలలో మన గ్రామం తరుపున పాల్గొనడం ఎంతో ఆనందంగా వున్నదని, ప్రతాప్ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎందరికో ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాడే లక్ష్మి, పంచాయతీ సెక్రటరీ సునేశ్, స్థానిక ఉపాధ్యాయురాలు నాగమణి, అంగన్వాడీ టీచర్స్ సునీత, అరుణకుమారి, తండ్రి ఇర్పా ప్రసాద్, రిపోర్టర్ ఈర్ల రామ్మోహన్ రావు, వాడే శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టాలని ఫిర్యాదు.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల ప్రజా పరిషత్ ఎంపీపీ భుక్యా రాధాపై అవిశ్వాసం పెట్టాలని టేకులపల్లి కి చెందిన 11మంది ఎంపిటీసీలు కొత్తగూడెం ఆర్డీవోకు, టేకులపల్లి ఎంపీడీవోకు వేరువేరుగా ఫిర్యాదు చేసినట్లు శుక్రవారం తెలిపారు. మండలంలో 14 మంది ఎంపిటీసీలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 మంది ఎంపిటీసీలు ఫిర్యాదు చేయడంతో బిఆర్ఎస్ పార్టీకి కేవలం ముగ్గురు మాత్రమే మిగిలి ఉన్నారు. ఫిర్యాదు లో భూక్యా శంకర్, బిల్లుడు తండా, బానోత్ పూర్ణ. బేతంపూడి ,బానోత్ సరోజిని . ప్రేగళ్ల పాడు, బానోత్ మౌనిక. తడికలపూడి , జాల సంధ్య. కోయగూడెం, భట్టు. శైలజ శంబుని గూడెం,వుండేటి ప్రసాద్. సులానగర్ , పూనెం స్వప్న కిష్టారం, చింత శాంత కుమారి. కొప్పు రాయి, ఉకే రామకృష్ణ, బద్దు తండా, వాంకుడోతు.దనలక్ష్మి, గొల్లపల్లి పాల్గొన్నారు.



# సిపిఎస్ రద్దుకు నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –సిపిఎస్ రద్దుకు నూతన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు పేర్కొన్నారు. యుటిఎఫ్ 10వ మండల మహాసభ స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాల సెంటర్ లో మండల అధ్యక్షురాలు మంగతాయి ఆధ్యక్షతన శు క్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడారు. నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ టీఎస్ యుటిఎఫ్ పక్షాన సంపూర్ణ మద్దతు సహకారం ఉంటుందని, మేనిఫెస్టో అంశాలను అమలు చేయాలని, సిపిఎస్ ను రద్దు చేయుటకు చర్యలు తీసుకోవాలని, విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ పాఠశాల మంజూరీ చేయాలని, ఉపాధ్యాయుల పెండింగ్ బదిలీల ప్రమోషన్లపై చర్యలు తీసుకోవాలని, టెట్ మినహింపు సంబంధించి ప్రత్యేక పరీక్షలు నిర్వహించాలని, జీవో 317 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను జమ చేయాలని, జీతాలు ఒకటో తేదీనే చెల్లించాలని, ప్రభుత్వం విద్యారంగం బలోపేతనికి కృషి చేయాలని కోరారు.వివిధ సంక్షేమ శాఖ ఉపాధ్యాయ పెండింగ్ లో ఉన్న బదిలీల ప్రమోషన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని, హాస్టల్లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ,ఆశ్రమ పాఠశాలలో పనిచేయుచున్న సిఆర్టి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని ,కేజీబీవీ యుఆర్ఎస్ కాంట్రాక్టు ఉపాధ్యాయులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూక్యా కిషోర్ సింగ్, ప్రధాన కార్యదర్శి నంది కృష్ణ, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారావు, రాంజీ, మాన్సింగ్, బాలు నాయక్ కృష్ణ,రామచందర్, సుశీల జానకి జ్యోతి, జ్యోతి, రమేష్ ,కె.వి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

– గౌడ సంఘం మండల అధ్యక్షుడు గంగరాజుగౌడ్



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వనికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు అండం గంగరాజుగౌడ్ శుక్రవారం శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గౌడ కులానికి ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పథకాలను పూర్తిచేయాలని కోరారు. అందులో భాగంగా జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గౌడులకి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని, 560 చట్టం ప్రకారం ప్రతి సొసైటీకి తాటి, ఈత వనములో పెంపకానికి 5 ఎకరాల ల్యాండ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో లిక్కర్ మాఫియా అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులు వెంటనే మూసివేయాలని ప్రభుత్వన్ని కోరారు.

# సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేనా...




**– హై కోర్టులో దావా వేసిన ప్రభుత్వ ఎనర్జీ సెక్రటరీ**

**– ఈ నెల 18 కి వాయిదా**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణిలో ఎట్టకేలకు ఆరేళ్ళ అనంతరం గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయని యాజమాన్యం, కేంద్ర కార్మికశాఖ ఉన్నతాధికారులు ప్రకటించినప్పటికి ఈ ఎన్నికలు జరుగుతాయో లేదోనన్న ప్రచారం జరుగుతుంది. ఈ నెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఈ ఎన్నికల్లో గుర్తింపు సంఘం కోసం ఎన్నికల బరిలో జాతీయ సంఘాలతో సహా 13 కార్మిక సంఘాలు నామీనేషన్లు దాఖలు చేశాయి. అంతేకాకుండా సింగరేణిలోని 11 ఏరియాల్లో కూడా ఎన్నికల బరిలో నిలిచిన కార్మిక సంఘాలు బొగ్గుగనులు, వివిధ డిపార్ట్‌మెంట్లతో సహా కార్మికవాడల్లో సైతం విసృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల గడువు దగ్గర పడుతున్న సమయంలో నూతనం తెలంగాణ ప్రభుత్వం ఎనర్జీ సెక్రటరీ హైకోర్టులో పిటిషన్ వేస్తూ ఈ ఎన్నికలు వాయిదా వేయాలని కోరారు. అలాగే గుర్తింపు సంఘం ఎన్నికలను వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించాలని కోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఎనర్జీ సెక్రటరీ వేసిన పిటిషన్‌ను శు క్రవారం అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టులో అడ్మిట్ చేశారు. దీంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయో లేదోనన్న విషయం ప్రశ్నార్ధకంగా తయారైంది. అలాగే ఈ నెల 18వ తేదీన హైకోర్టులో ఈ అంశంపై వాదోపవాదాలు జరగనున్నట్లు తెలుస్తోంది. కాగా రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయని కేంద్ర కార్మకశాఖ, సంస్థ యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల బరిలో నిలిచే అవకాశమున్న 13 సంఘాలు తమ నామీనేషన్లను దాఖలు చేసి ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న కార్మికసంఘాలకు, సింగరేణియులకు ఈ ఎన్నికలు వాయిదా పడటంతో నిరాశే మిగిలింది. స్వరాష్ట్రంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థ సింగరేణిలో 6 సంవత్సరాల క్రితం ఎన్నికలు జరిగాయి. ప్రతి నాలుగేళ్ళకొకసారి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న కార్మికసంఘం కోర్టులో పిటిషన్ వేయడంతో వాయిదా పడుతూ వచ్చాయి. ఇప్పటికైన గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయని అనుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ ఎనర్జీ సెక్రటరీ హైకోర్టును ఆశ్రయించడంతో ఈ ఎన్నికలపై మీమాంసా కొనసాగడమే కాకుండా నీలి నీడలు కమ్ముకున్నాయా... అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిందేనని జాతీయ కార్మిక సంఘాలుగా ఉన్న ఎఐటియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్ సంఘాలు మాత్రం డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టియుసి సంస్థలో కొంతమేరకు బలహీనంగా ఉండటమే ఇందుకు కారణమా... అన్న అనుమానాన్ని బిఎంఎస్, ఎఐకెఎంఎస్ జాతీయ కార్యదర్శి పి.మాధవనాయక్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 18వ తేదీన హైకోర్టులో వాదనాలు జరిగిన అనంతరమే ఎన్నికల నిర్వహాణపై నిర్ణయం జరిగే అవకాశాలున్నాయి.

# మెచ్చా నాగేశ్వరరావు ఓటమికి శాపాలయిన కే సి ఆర్ ప్రభుత్వ వైఫల్యాలు..






**కొంపముంచిన ఓవర్ కాన్ఫిడెన్స్....**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) కోట్ల రూపాయలతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు మెచ్చా నాగేశ్వరరావు ఓటమికి కేసిఆర్ ప్రభుత్వం చేసిన వైఫల్యాలే శాపంగా మారి ఘోర ఓటమికి బాటలు వేశాయి. ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, పథకాలను పకడ్బందీగా అమలు చేయలేని నిశ్యయితా నియోజకవర్గ ప్రజలను నిరుత్సాహానికి గురిచేసింది కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అరాకొర అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు మొండిచేయి చూపడంతో ప్రజలకు ప్రభుత్వంపై అయిష్టత ఏర్పడింది దళితబంధు, బీసీబందు, రెండు పడకల ఇళ్లు, రేషన్‌కార్డులు, మొదలగు పథకాలు పూర్తిగా అమలు కాకపోవడంతో ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే కర్ణుడి చావుకు వంద కారణాలు అన్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో టిఆర్ఎస్ పార్టీని వీడి నేటి మంత్రిలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో మండలంలో ఉన్న వారి అభిమానులు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. దీనివలన ఆయనకు కోలుకోలేని దెబ్బతగిలింది. 2018 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సిపిఐ కాంగ్రెస్, కూటమి సహకారంతో గెలుపొందిన మెచ్చా నాగేశ్వరరావు ఆ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గం మెచ్చా నాగేశ్వరావుకు మద్దతు పలకడంతో గెలుపు సాధ్యమైంది. అప్పటి రాజకీయ పరిణామాలు మారడంతో టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని టిఆర్ఎస్‌లోకి వెళ్లిన మెచ్చా నాగేశ్వరరావు ఆయనను గెలిపించిన పార్టీలకు దూరమై టిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు దగ్గర అయ్యారు నియోజకవర్గానికి ఏమి అడిగినా కాదనకుండా నిధులను ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించినా ప్రజలలోకి చొచ్చుకొని పోయే అలవాటు లేని మెచ్చా నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు దూరం అవుకుంటూ వచ్చారు. మండల నాయకులు మాట తప్ప ప్రజలకు ఏం కావాలో ప్రజల నాడిని పట్టుకోలేకపోయారు. అప్పటికి మండలంలో మెచ్చ నాగేశ్వరావును గెలిపించాలని ఉద్దేశంతో మండల కేంద్రంలోని ముగ్గురు నాయకులు ఎంత కష్టించిన ఫలితం లేకుండాపోయింది. నేనే గెలుస్తాను అన్న అతి నమ్మకంతో ఉన్న మెచ్చ నాగేశ్వరావుకు నిరాశే ఎదురైంది గెలుపు ఇబ్బందికరంగా ఉందని కొంతమంది నాయకులు విషయాన్ని ఆయన ముందు ఉంచిన వారిని పక్కన పెట్టి మనమే గెలుస్తున్నాం అనే వాళ్ళని చేర తీసేవారు. గణపతి నవరాత్రుల సందర్భంగా వచ్చిన వారికి కాదనకుండా ఆయనకు తోచిన సహాయ సహకారాలను అందించి ఈ క్రమంలోనే దసరా ఉత్సవాలలో భాగంగా బతుకమ్మ ఆడపడుచులకు ఒక అన్నగా ఆర్థిక సహాయం అందించి తన వద్ద సహాయం పొందిన వారే తనను గెలిపిస్తారని అతి నమ్మకంతో ఉన్న మెచ్చా నాగేశ్వరరావు కు చేదు అనుభవం ఎదురయింది. సందెట్లో సడే మీయా అన్నట్లు ఎన్నికల సమయంలో గూడు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పేరిట రూ.5 లక్షలను అందిస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించడంతో ప్రజలలో ఆశలు చిగురించాయి. గృహలక్ష్మికి దరఖాస్తులు చేసుకున్న అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో ఆ పథకం కూడా అటకెక్కింది మెచ్చా వెళ్లిన ప్రతి కార్యక్రమంలో గ్రామ ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతుంటే ఈ ప్రజలంతా తన వెంటే ఉంటారని తనను గెలిపిస్తారని బలమైన నమ్మకంతో ఉన్న మెచ్చా నాగేశ్వరరావుకు నిరాసే మిగిలింది మెచ్చా పై విజయం అలిగింది. ఏది ఏమైనా ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న వ్యతిరేకం, గెలుపు పై మెచ్చా కు ఉన్న అతి నమ్మకం ఆయన ఓటమికి కారణాలు అయ్యాయి.

# వరాహవతారంలో వైకుంఠ రాముడు

**– 3వరోజు వంగ రంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు**

**– భక్తులకు వరాహవతారంలో దర్శనమించిన స్వామివారు**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు వంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం 3వ రోజు వరాహావతారంలో రామయ్య భక్తులకు దర్శనమిచ్చారు. ఇది ఇలా ఉండగా ప్రజాసృష్టి చేద్దామనుకున్నా స్వయం ప్రభువు బ్రాహ్మదుల మరో విన్న నారాయణడు నీటిలో మునిగి ఉన్న భూమిని బయటకు తీయడానికి వరాహ అవతారాన్ని ధరించాడు భూమిని తన కోరలతో పైకెత్తాడు ఈ కార్యములో ఆటంకం కలిగిన లోక కంటకుడైన



హిరణ్యక్షుడు అనే రాక్షసుడుని సంహరించి భూమిని స్వామి వారు రక్షించారు అవతారాన్ని పూజిస్తే రాహు గ్రహ దోషాలు తొలగిపోతాయని అర్చకులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఈ అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రధాన ఆలయంలోని ఉత్సవ మూర్తులకు వరాహవతారం అలంకరించిన అర్చకులు వరాహవతారంలో ఉన్న రామయ్యను ప్రత్యేక పలికిలో ఉంచి మంగళ వాయిద్యాలు మేళ తాళాలు వేదమంత్రాలు కోలాటం నృత్యాల నడుమ విధిలా స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపానికి తీసుకొచ్చారు. అక్కడ ప్రత్యేక వేదికపై స్వామివారిని ఆసీనులను చేయగా అక్కడ వేచి ఉన్న శేష భక్తులు స్వామి వారిని కనులారా వీక్షించి తరించారు... సాయంత్రం 4 గంటలకు స్వామివారిని రాజ వీధిలో ఉన్న విశ్రాంతి మండపం వద్ద తీసుకొచ్చారు.. అక్కడ ఉన్న భక్తులను తాత గుడిసెంటర్ వద్దకు సకల రాజ లాంఛనాలతో తీసుకొని వెళ్లి భక్తుల దర్శనార్థం ఉంచారు.. అక్కడి నుంచి స్వామివారి తీసుకొని వెళ్లి మూలవారాలకు సేవా కాలం జరిపారు... దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి, ఏఈవోలు శ్రావణ కుమార్, రామకృష్ణ, ఆస్థాన చార్యులు కేఈ స్థలసాయి, ప్రధాన అర్చకులు అమరవాది విజయ రాఘవన్, కుడిచేటి రామాంజనేయ చార్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన.



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాశ్చాత్య సంస్కృతి నుంచి దిగుమతి చేసుకున్న దుష్ట సాంప్రదాయం ర్యాగింగ్ అని పాల్వంచ డిఎస్పి వెంకటేష్ తెలిపారు. పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్వంచ డిఎస్పి వెంకటేష్ మాట్లాడుతూ ర్యాగింగ్ సంస్కృతితో భారతదేశంలోని ఎన్నో విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో జూనియర్ విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలు తీసుకున్నారని తెలిపారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు సహాయం చేయాలేకాని ర్యాగింగ్ చేయకూడదన్నారు జూనియర్లు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఎస్సై, టౌన్ ఎస్ఐ రమాదేవి షీటీం, ఏయుటిహెచ్ వి.శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల క్రీడోత్సవాలు







పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాల, బాలికలకు భద్రాద్రి జిల్లా స్థాయి క్రీడా పోటీలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు 14 డిసెంబర్ 2023 నుండి 16 డిసెంబర్ 2023 వరకు నిర్వహించబడుతున్నాయి. 14 డిసెంబర్ 2023న గౌరవ ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం గారిచే ఘనంగా ప్రారంభించుకోబడి నేడు అనగా 15 డిసెంబర్ 2023 రెండవ రోజు బాలికలకు వివిధ క్రీడాంశాలలో క్రీడా పోటీలు నిర్వహించబడినవి. ఐటీడీఏ భద్రాచలం పరిధిలోని మొత్తం 7 జోన్ ల నుండి 674 మంది బాలురు 621మంది బాలికలు మొత్తం 1295 మంది మొత్తం 8 క్రీడా అంశాలలో ఈ క్రీడా పోటీలకు హాజరైనారు. ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించబడినది. వివిధ క్రీడాంశాలలో ఉన్నత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాల కు హాజరు పరచబడును. ఈ క్రీడా పోటీలు నిర్వహించుటకు వివిధ నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వసతి సౌకర్యాలు, మంచి పోషకాహారం, వైద్య సదుపాయాలు కల్పించి 40 మంది వివిధ ఆశ్రమ పాఠశాలలచే ఈ జిల్లా స్థాయి గిరిజన క్రీడోత్సవాలు వహింపబడుతున్నాయి. ఈ రెండో రోజు గిరిజన క్రీడోత్సవాలకు పరిశీలకులుగా పి.మణెమ్మ డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఐటీడీఏ భద్రాచలం, యస్. చంద్రమోహన్ , ఏటీడీఓ దమ్మపేట పి. నరసింహారావు, ఏటీడీఓ భద్రాచలం, బి.రూపాదేవి, ఏటీడీవో ఇల్లందు, యస్.కె.జహీరుద్దీన్, ఏటీడీవో వైరా, యన్. తిరుమల రావు, ఏటిడిఓ ఖమ్మం, కె.రమణయ్య, ఏసీఎంవో పిఎంఆర్సి ఐటీడీఏ అధికారులు శుక్రవారం జరిగిన వివిధ క్రీడాంశాలను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవాలు నిర్వహించటం జరిగినది. ఈ క్రీడోత్సవాల నిర్వహణా ఏర్పాట్లు బి.గోపాల్‌రావు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఐటీడీఏ, జోనల్ స్పోర్ట్స్ అధికారులు కె.వెంకట్ నారాయణ, యస్. నాగేశ్వరరావు, బి.రాంబాబు, బి.నెహ్రూ మొదలగు అధికారులు పర్యవేక్షణలో జరుగుచున్నవి. బాలికల విభాగం క్రీడా అంశాల పర్యవేక్షణ బాధ్యతలు డాక్టర్ ఎం.వీరానాయక్ పిడి స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని బి.వెంకటేశ్వర్లు పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం వారు పర్యవేక్షించగా, బాలుర విభాగం క్రీడా అంశాలు ఎస్.బాలసుబ్రమణ్యం పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కరకగూడెం, బి.హరికృష్ణ పిడి ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తపల్లి కె.వెంకటేశ్వర్లు పి ఈ టి ఆశ్రమ ఉన్నత పాఠశాల సున్నం బట్టి వారి పర్యవేక్షణలో జరిగినవి. వివిధ క్రీడాంశాల నిర్వహణకు 70 మంది పి.డి, పి.ఈ.టిలు పాల్గొన్నారు. వాలంటీర్ విభాగం బాధ్యతలు యన్.సి.సి ఆఫీసర్స్ బి.నాగులు, బి.తారాచంద్, బి.కృష్ణ, జి.చలపతిరావు స్కౌట్స్ ఆఫీసర్ ఈ క్షణంలో విద్యార్థి వాలంటీర్ల విభాగం ఈ క్రీడా పోటీలలో వివిధ సేవలు అందించారు. కిన్నెరసాని వైద్య ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు విద్యార్థులకు ఆరోగ్య సేవలు అందించారు. క్రీడా పాఠశాల హెచ్.యం. బి.చందు, వివిధ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జి.భద్రు, ఎహెచ్ఎస్ రేగళ్ల తండా, సిహెచ్.బుచ్చిరాములు, ఎహెచ్ఎస్ పాల్వంచ, వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉపాద్యాయులు వివిధ నిర్వహణ కమిటీలలో పాల్గొని జిల్లా గిరిజన క్రీడా ఉత్సవాల నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు.

## పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు జాతి ఔన్నత్యం కోసం పొట్టి శ్రీరాములు చేసిన సేవలను పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, రావిక్రింద కుమార్‌రాజ, కోరుకొండ మోహన్ శీమకుర్తి సుబ్బారావు, కలకోటి లక్ష్మినారాయణ, సత్యవరపు సంపూర్ణ, భోగవల్లి రాంబాబు, జల్లిపల్లి నారాయణరావు, వంటిపల్లి నర్సింహారావు, సత్యవరపు బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటి సిఎం భట్టిని కలిసిన వేముల భారతి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ప్రజా భవన్‌లో మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క దంపతులను అశ్వారావుపేట-1 ఎంపిటిసి వేముల భారతి ప్రతాప్‌లు శుక్రవారం కలిసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. భట్టి విక్రమార్క విలువలతో కూడిన రాజకీయాన్ని చేస్తూ నేటి యువతకు స్ఫూర్తి దాయకంగా ఉన్నారని క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేరుగా దేశ రాజకీయాలలో తన మార్కు చూపించారని వేముల భారతి అన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకై కృషి చేయగల సత్తా ఉన్న నాయకుడు బట్టి విక్రమార్క అని పేర్కొన్నారు.



# అంగన్వాడి కేంద్రానికి గేటు బహుకరణ

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – పాత పాల్వంచలోని అంగన్వాడి స్కూల్ లో బయట గేటు లేక లోపలికి పశువులు వచ్చి చదువుకునే విద్యార్థి విద్యార్థినీలకు చాలా డిస్టర్బెన్స్ కలిగిస్తూ ఇబ్బందిగా ఉన్నది అని అంగన్వాడి స్కూల్ యజమాన్యం ప్రధానోపాధ్యాయురాలు మంజుల వారి స్టాఫ్ ఇతర ఉపాధ్యాయులు నాకు తెలియజేయగా వారికి రూ.6 వేల పైగా ఖర్చుతో కూడిన గేటు తయారు చేయించి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జీఎస్ ఫంక్షన్ హాల్ అధినేత, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ చలవాది రాజ్యలక్ష్మి, సాయి లిఖిత్ అంగన్వాడి స్కూల్ మేడం మంజుల పాల్గొన్నారు.



# నూతన ఛాంబర్ లోకి మంత్రి తుమ్మల

### – శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావు నూతన సచివాలయంలో నూతన చాంబర్ లో శుక్రవారం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికిన అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొని చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తుమ్మలను శాలువాతో సత్కరించి, పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు హరిబాబు , జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు సైదుబాబు,బొల్లం. ఉదయ్ కుమార్,సాయి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి




**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ జిల్లా కోర్టు కాన్ఫరెన్స్‌హాల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో శుక్రవారం తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులను, ఈపిటి కేసులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సుచరిత, డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్, పి.పీలు పోసాని రాధాకృష్ణమూర్తి, ఆర్ విజయ్ కుమార్,వెలగల నాగిరెడ్డి, ఏపీపీలు లావణ్య, విశ్వశాంతి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్‌మక్కడ్, ఇన్సూరెన్స్‌కు సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గాదె రామచంద్ర రెడ్డి, అంబటి రమేష్, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

# శ్రీ హరి హర క్షేత్రంలో ఈనెల 17న మహా పడిపూజ కార్యక్రమం

**– ఆలయ కమిటీ చైర్మన్ ఎల్.కృష్ణ**

ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక జెకె కాలనీ శ్రీ హరి హర క్షేత్రంలో ఈ నెల 17న అయ్యప్ప స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎల్.కృష్ణ తెలిపారు. ఉదయం 7 గంటలకు పూర్ణ పుష్పలాంబ సమేత హరిహర పుత్ర అయ్యప్పస్వామివారికి స్వాములచే సహస్ర నామార్చన, 9 గంటలకు ప్రదీప్ శర్మ, రాఘవ శర్మ లచే పడిపూజ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. అనంతరం భజన కార్యక్రమం గణేష్ గురు స్వామి చే నిర్వహించబడునని తెలిపారు. అనంతరం ఒంటిగంట నుండి స్వాములకు, భక్తులకు తీర్థ




ప్రసాదములు, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిచబడుననీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరవుతారని, అదేవిధంగా విశిష్ట అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తాసిల్దార్ కోట రవికుమార్, సింగరేణి జిఎం జాన్ ఆనంద్, ఐరన్ మర్చంట్ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు, డిఎస్పి ఎస్వీ రమణమూర్తి, సిఐ కరుణాకర్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు జుగుల్ కిషోర్ ఖండేల్వాల్ పాల్గొంటారని ఆయన తెలిపారు. కాబట్టి అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కృష్ణ కోరారు.

# గిరిజనులకు బహుదూరమైన ఓపెన్ స్కూల్ విద్య

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైశాల్యంలో రాష్ట్రంలోనే పెద్దది. అత్యధిక గిరిజన జనాభా కలిగిన జిల్లా కూడా ఇదే. 23 మండలాలున్న ఈ జిల్లా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు (తెలంగాణ ఓపెన్ స్కూల్ సిస్టం) కో– ఆర్డినేటర్‌ని నియమించకపోవడం విశేషం. అక్షరాస్యత పెంచడంలో అధికారులకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం అవుతుంది. ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ లను పెంచడం, స్టడీ సెంటర్లను పర్యవేక్షించి, అడ్మిషన్లు పెరిగేలా చూడటం టాస్ కో –ఆర్డినేటర్ విధులు. మధ్యలో చదువు మానేసి, రెగ్యులర్‌గా చదవలేని వారి కోసం ఏర్పాటు చేసిందే టాస్. ఇంతటి ప్రధానమైన టాస్ కో – ఆర్డినేటర్ పోస్టును తెలంగాణా ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికి ఉమ్మడి జిల్లాలు అయిన 10 జిల్లాల కేంద్రాల్లోనే కో – ఆర్డినేటర్ లు ఉన్నారు. గతంలో ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలు రాయడానికి నియోజకవర్గ పరిధిలో ఒక పక్ష కేంద్రం ఉండేది కానీ కొన్ని సంవత్సరాలుగా ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్ష కేంద్రాలకు జిల్లా హెడ్ కోటర్స్ కు మార్చారు ఎంతటి మారుమూల ప్రాంతానికి చెందినవారు అయిన జిల్లా కేంద్రంలోనే పరీక్షలు రాయాలి చర్ల, కరకగూడెం మండలాల నుంచి అభ్యర్థుల పక్ష రాయడానికి జిల్లా కేంద్రానికి వెళ్లి పరీక్షలు రాయాలంటే వంద కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. దీంతో ప్రతి సంవత్సరము సుమారు 3000 ఉండే అడ్మిషన్లు నెమ్మదిగా దిక్కుకుంటూ వస్తున్నాయి. ఈ విధంగా కేంద్రంలో పరీక్షలు నిర్వహించడం కారణంగా చాలామంది గిరిజనులకు ఓపెన్ విద్య బహుదూరమైపోయిం. ఓపెన్‌టెన్త్, ఇంటర్ పరీక్షలు రాయలేకపోతున్నారు.. గిరిజనులకు అక్షరాస్యత అందని ద్రాక్ష గానే మిగిలిపోతుంది.

# మునిగేలా నరేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మణుగూరు మండల పరిధిలో గల తిర్లపురం గ్రామ పంచాయతీలో గల బెస్తగూడెం గ్రామానికి చెందిన మునిగేలా నరేష్ అనే వ్యక్తి ప్రమాదవశత్తు చేయి విరిగి ముగ్గురు ఆడపిల్లలతో కుటుంబ పోషణ లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ వషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త కర్నె రవి స్పందించి వెంటనే మణుగూరు పట్టణానికి చెందిన అక్కిరెడ్డి సురేందర్‌రెడ్డి సహాయంతో బాధితుడికి 25 కేజీలు అందజేసి తన మానవాత్వన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాక రామకృష్ణ, చింతల రాము, మునిగేల సాంబశివరావు, పొనగంటి సంతోష్, బట్ట సాంబశివరావు, బట్ట సాంబయ్య, మునిగేలా కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మనోవేదనకు గురై యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్ని మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. పోలీసులు– కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామానికి చెందిన బలగాని సందీప్ (20) గతంలో 'ఫోక్సో' కేసులో నిందితుడు, ఆ కేసు కోర్టులో చివరి దశలో ఉన్నదని ఆ కేసు నిమిత్తం సందీప్ కు శిక్ష పడుద్దని భయాందోళనకు గురిఅయ్యి మనోవేదనతో శుక్రవారం తెల్లవారుజామున ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడి సోదరుడు వెంకన్న ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ అంజయ్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అంబేద్కర్‌భవన్, మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలి





**– పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఇల్లందు పట్టణంలో నత్త నడక నడుస్తున్న అంబేద్కర్‌భవన్ నిర్మాణ పనులను, మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గుత్తేదారులను, అధికారులను ఆదేశించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులో నిర్మాణం జరుగుతున్న అంబేద్కర్ భవన్ ప్రాంతాన్ని నిర్మాణంలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవన, ట్యాంకు నిర్మాణ పనులలో నాణ్యత పరిమానాలు పాటించాలన్నారు. నాణ్యత విషయంలో ఏలాంటి లోటుపాట్లు జరిగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్ కుమార్ , వారా రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఈశ్వర్, వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహ రావు, సూపర్వైజర్ మని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ కుటుంబాలకు అండగా రాధక్క

**– రేగులగండి లో రగ్గుల పంపిణీ**

**– దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ**



మణుగూరు, సూర్య (మేజర్‌న్యూస్) – మండలపరిధిలోని కూనవరం గ్రామపంచాయతీ పరిధలోని ఆదివాసీ గ్రామమైన రేగుల గండిలో శుక్రవారం దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా 65 కుటుంబాలకు రంగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గంట రాధా మాట్లాడుతూ దానధర్మ ట్రస్ట్ సేవలు నిరంతర ప్రక్రియ అని పేదవారికి ఏ కష్టం వచ్చినా ట్రస్టు ద్వారా ఆదుకుంటామని మా ట్రస్టుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ చలికి వణుకుతున్న మా కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధక్క తమ బాధను అర్థం చేసుకొని రగ్గులు పంపిణీ చేసి మా కుటుంబాలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ స్వచ్ఛ ఆటో డ్రైవర్‌ను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి.

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న పాషాకు అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చు పడిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం పాష ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం డాక్టర్లతో మాట్లాడారు. నిమ్స్ హాస్పటల్‌కు డాక్టర్లు రిఫర్ చేయడంతో నిమ్స్ హాస్పటల్‌కు వెళ్లేందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో మాట్లాడి నిమ్స్ హాస్పిటల్లో చేరెందుకు కృషి చేస్తానని పాషాకు ఓదార్పునిచ్చారు. ఆరోగ్యం కుదుటపడుతుందని, యధావిధిగా నడవగలుగుతావని, ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్‌కుమార్, వారా రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఈశ్వర్, యువజన నాయకులు మెరుగు కార్తీక్, అక్కపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# కిన్నెరసాని పథకం కార్మికులకు అండగా ఉంటాం



– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం పట్టణానికి త్రాగునీరందిస్తున్న కిన్నెరసాని నీటి ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని, కార్మికులకు కమ్యూనిస్ట్ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రమిస్తున్నారని, వీరికి అధికారులు శ్రమకుతగిన వేతనం సకాలంలో అందించాల్సిన అవసరం ఉందన్నారు. కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు అమలయ్యేవిదంగా అధికారులపై వత్తిడి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెద్దాడు నగేష్, కార్మికులు పాల్గొన్నారు.

# వికె- 7గని ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వికె–7 గనిలలో సెమీ క్రిమ్స్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా గని మనేజర్ జె.శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మత ఫాస్టర్ కిరణ్ యేసుప్రభువు పవిత్రతను గురించి వికె–7 ఉద్యోగులకు తెలియ చేసినారు. మనమందరము మతాలకు అతీతంగా అన్న తమ్ముల వలె కలిసి పని చేయడం మంచిదని మేనేజర్ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని మేహేష్, క్రిస్టియన్ సోదరులు వికె–7 టెంపుల్ కమిటి సభ్యులు ఆర్గనైజింగ్ చేసినారు. కార్యక్రమ తరువాత ఉద్యోగులకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో పిట్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాస, ఎస్‌ఓ అభిలాష్, సర్వే ఆఫీసర్ ఒంప్రకాస్, పిట్ సెక్రెటరీ శనిగరపు శంకర్, కుమార్‌రావు, హెచ్‌ఓఎం దేవిడ్, పవన్, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ మున్సిపల్ చైర్‌పర్సన్ వినతి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాలను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, బిఆర్‌ఎస్ వార్డు కౌన్సిలర్, కొత్తగూడెం బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు కలెక్టరు కార్యాలయములో కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కొత్తగూడెం పురపాలక సంఘములో వివిధ గ్రాంటుల ద్వారా చేపట్టుచున్న టువంటి వర్కులలో ప్రస్తుతము కొన్ని వర్కులు పెండింగ్ లో ఉన్నాయని మరికొన్ని వర్కులు కౌన్సిల్ ఆమోదము పొంది టెండరు ప్రక్రియ పూర్తీ కాలేదని, 36 వార్డులలో మంచినీటి సమస్య ఏర్పడకుండా ఉండుటకు గాను వార్డుకు రూ.2.00 లక్షలను కౌన్సిల్ ఆమోదము తెలిపియున్నారని అట్టి పనులను, పలు అభివృద్ధి పనులు, మౌళిక సదుపాయాలను యుద్ద ప్రతిపాదికతన పూర్తీ చేయుటకు గాను తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ సమస్యలను, అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తీ చేయుటకు గాను జిల్లా కలెక్టరు సానుకూలంగా స్పందించారని సీతాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ వేల్పుల దామోదర్, బిఆర్‌ఎస్ వార్డు సభ్యులు కొలపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వేముల ప్రాసాద్, అంబుల వేణుగోపాల్, బండి నరసింహారావు, రుక్మధర్ బండారి, వై.శ్రీనివాస రెడ్డి, బలిసేట్టి సత్యభామ, గుమ్మడేల్లి కల్యాణి, కూరపాటి విజయ లక్ష్మి, కొత్తగూడెం పట్టణ బిఆర్‌ఎస్ నాయకులు యూసుఫ్, బలసేట్టి సుందర్ రాజ్, మధ శ్రీరాములు, మోరె రమేష్, గుమ్మడేల్లి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్**

స్థానిక భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 72వ వర్థంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు జాతి ఔన్నత్యం కోసం పొట్టి శ్రీరాములు చేసిన సేవలను పలువురు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, రావిక్రింద కుమార్‌రాజ, కోరుకొండ మోహన్ శీమకుర్తి సుబ్బారావు, కలకోటి లక్ష్మినారాయణ, సత్యవరపు సంపూర్ణ, భోగవల్లి రాంబాబు, జల్లిపల్లి నారాయణరావు, వంటిపల్లి నర్సింహారావు, సత్యవరపు బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.